కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించడంపై హర్షం



కర్పూరి ఠాకూర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయీ బ్రహ్మణ సంఘం సభ్యులు

మల్లాపూర్: స్వాంతంత్ర్య సమరయోధుడు, బీహార్‌మాజీ ముఖ్యమంత్రి దివంగత కర్పూరి ఠాకూర్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్న ప్రకటించడంతో నాచారం నాయీబ్రహ్మణ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం నాచారంలో కర్పూరి ఠాకూర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నాయీ బ్రహ్మణ సంఘ గౌరవ అధ్యక్షులు అంజనేయులు నాయి, అధ్యక్షులు బాలకృష్ణ నాయి పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు



బోడుప్పల్: లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో గురువారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు స్వాతంత్ర సమర యోధుల వేషాధార ణలో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శారద, వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీరాముని వేషధారణ పోటీలు



రామంతాపూర్ : గణేష్‌నగర్‌లోని కాకతీయ హైస్కూల్‌లో గణతంత్ర వేడుకల్లో భాగంగా విద్యార్థులకు గురువారం నిర్వహించిన శ్రీరాముడి వేషధారణ పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో శ్రీరాముడిగా అభిరామ్, సీతాదేవిగా అన్య లక్ష్మణుడిగా పవన్, హనుమంతుడిగా రిషబ్‌లు వేషధారణ పోటీల్లో బహుమతులు పొందారు. స్కూల్ డైరెక్టర్ కె.వైభవి పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు బీజేపీ ఫిషర్మెన్ సెల్ కన్వీనర్



రామంతాపూర్ : తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఫిషర్మెన్ సెల్ కన్వీనర్ కావర్తి మోహన్ కృష్ణ, కావర్తి శైలజ దంపతులను రాష్ట్రంలో మత్స్య సహకార సంఘాల అభివృద్ధికి వారు చేసిన కృషిని గుర్తించి భారత ప్రభుత్వం శుక్రవారం (నేడు) న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల ఉత్సవాలకు అతిథులుగా ఆహ్వానించారు. మోహన్ కృష్ణ జాతీయ మత్స్య సహకార సమాఖ్య బోర్డు డైరెక్టర్‌గా, రామంతాపూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు.

రాజాబహదూర్ వెంకట్రామిరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి



రాజాబహదూర్ వెంకట్రామిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రెడ్డి సంఘం ప్రతినిధులు

మల్లాపూర్: రాజాబహదూర్ వెంకట్రామి రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మల్లాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు దోమ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ చౌరస్తాలో రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. హైద్రాబాద్‌లో రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేసి అనేక మంది రైతు కుటుంబాల,పేద విద్యార్థులకు విద్య అందించేందుకు కృషి చేశారన్నారు. ఆయన స్ఫూర్తితోనే మిగతావాళ్లు కుడా వసతి గృహాలు, భవన్లు ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు ధర్మారెడ్డి, దయా కర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, యాకుబ్‌రెడ్డి, పద్మారెడ్డి పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి

కాప్రా: అధికారులు సమన్వయంతో పనిచేయాలని కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అన్నారు. గురువారం కాప్రా భాస్కర్‌రావు నగర్‌కాలనీ వాసులతో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో సమావేశం నిర్వహించారు. కాలనీలో చెత్త చెదారం, భూగర్భడ్రైనేజీ పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల్, ఏఈ అభిషేక్, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, జలమండలి ఏఈ రోహిత్, హర్టికలర్ అధికారి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌జామ్



ఉప్పల్ : ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో గురువారం నుంచి ఇండియా, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌కు అభిమానులు పోటెత్తారు. దీంతో స్టేడియం పరిసర ప్రాంతాల్లోనే కాకుండా హబ్సిగూడ నుంచి బోడుప్పల్ వరకు, అటు వైపు నాగోల్ వరకు, అంబర్‌పేట వరకు ట్రాఫిక్ స్తంభించి పోయింది. ఉదయం మ్యాచ్ ప్రారంభం కావడం స్కూల్ విద్యార్థులు, ఉద్యోగులు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ పోలీసులు భారీగా మోహరించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేసిన ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు.

ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం



సీనియర్ ఓటర్లను సత్కరిస్తున్న డీసీ శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు

అల్వాల్: ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఇచ్చిన బలమైన ఆయుధం ఓటు హక్కు అని ఆ ఓటు హక్కును వినియోగించుకోవాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం అల్వాల్ సర్కిల్ కార్యాలయం వద్ద సీనియర్ ఓటర్లు సోమశేఖర్‌రావు, హన్మంతరావును సత్కరించి నూతన ఓటర్ కార్డులు పొందిన వారిని అభినందించారు. కార్యక్రమంలో ఏఎంపీ నర్సింహారెడ్డి, సూపరింటెండెంట్ స్వామి, నారాయణ, ఏఎంహెచ్‌వో మంజుల, శానిటేషన్ సూపర్‌వైజర్ ప్రభాకర్, హర్టికల్చర్ అధికారి నవీన్, స్థానిక నాయకులు సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లయోలా అకాడమీలో జాతీయ ఓటర్ల దినోత్సవం దృశ్యం

లయోలాలో జాతీయ ఓటర్ల దినోత్సవం

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అల్వాల్‌లోని లయోలా అకాడమీలో జీహెచ్ఎంసీ అల్వాల్ సంయుక్తాధ్వర్యంలో బ్యాలెట్ కాంట్రివ్ సెమినార్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ పార్థసారధి, అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.జోజిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ అరుణ్‌జ్యోతి, అంథోని ప్రభు, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ కె.రమ,డీన్ డాక్టర్ రత్నవాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

బోడుప్పల్:ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని బోడుప్పల్ కమిషనర్ జి. వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించు కుని బోడుప్పల్‌లో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవంను నిర్వహించి సీనియర్ సిటిజన్ ఓటర్లను సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకుని, దానిని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఓటర్లు, అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మేనేజర్ నాగేంద్రబాబు, డిఈఈ బాలమురళి, సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.



సీనియర్ సిటిజన్ ఓటర్‌ను సన్మానిస్తున్న కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మల్లాపూర్ కౌండిన్య భవన్‌లో మహిళా సమాఖ్య సంఘం సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా సంఘం సభ్యులు తాము తీసుకున్న రుణాలను సక్రమంగా వడ్డీలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, డీసీ ముకుందా రెడ్డి, సాయిజెనోఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్‌శ్రీనివాస్, ప్రెసిడెంట్ ఊర్మిళ, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ భవనం ఏర్పాటు చేయాలి

కాప్రా: శ్రీనగర్ కాలనీలో సీనియర్ సిటిజన్ భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం మాజీ కార్పొరేటర్ పావనీ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ అధ్యక్షులు బాలనర్సింహ వంశరాజ్, ఉపాధ్యక్షులు రంగరాజు, వరప్రసాద్, ప్రసాద్, గణేష్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యుత్ మీటర్‌కి ఫోన్‌నెంబర్ లింక్ చేసుకోవాలి

కుషాయిగూడ: ఎలక్ట్రికల్ మీటర్‌కి విద్యుత్ వినియోగదారులు ఫోన్‌నెంబర్ లింక్ చేసుకోవాలని చర్లపల్లి ఏడీఈ సతీష్ తెలిపారు. దీంతో ఎలక్ట్రికల్ బిల్లు ఎప్పటికప్పుడు మీకు సమాచారం వస్తుందన్నారు. అంతేకాకుండా పవర్‌కట్ సమాచారం మేసేజ్ రూపంలో ఫోన్‌కు వస్తుందని పేర్కొన్నారు.

నాలాపై ఉన్న ర్యాంపులను తొలగించాలి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవానీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 21లో నాలాపై నిర్మించిన ర్యాంపులను తొలగించాలని కోరుతూ జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ ప్రవంతికి భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఇష్టానుసారంగా ర్యాంపులను కట్టడంతో డ్రైనేజీ శుభ్ర పర్చకపోవడంతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుందని ఆమెతో పర్కొన్నారు. కాలనీ ప్రధాన కార్యదర్శి చిక్క నర్సింహా,సంయుక్త కార్యదర్శి కిషన్ సింగ్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ఉచిత న్యాయ సహాయం

కుషాయిగూడ: ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు నేటి నుంచి ఉచిత న్యాయ సహాయాన్ని అందించనున్నట్లు హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ తెలి పారు. ఇందు కోసం ప్రత్యేక న్యాయ సహాయ కేంద్రాన్ని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. కొంత మందికై నా సత్వర న్యాయం అందాలనే ఆకాంక్షతోనే ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 7710678678 నెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు.

దండోరా ఉద్యమానికి పునాది మహిళలే

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ



హబ్సిగూడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

హబ్సిగూడ: హబ్సిగూడలోని సుప్రభాత్ హోటల్‌లో గురువారం రాష్ట్ర మాదిగ మహిళల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సీనియర్ మహిళ నాయకురాలు మేరి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. దండోరా ఉద్యమానికి పునాది మహిళలే అని, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మొదట సమాజానికి చాటిన వ్యక్తుల్లో తొలితరం దండోరా ఉద్యమనాయకురాలు మాజీ మంత్రి టీఎన్.సదాలక్ష్మీ స్ఫూర్తితో దండోరా ఉద్యమం నడుస్తుందన్నారు. ఆమె స్ఫూర్తితోనే దండోరా ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా రూపాంతరం చెందిందన్నారు. కార్యక్రమంలో నాయకులు వరలక్ష్మీ, మహేశ్వరి, సుగుణమ్మ, రాధ, సుగుణ, కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మల్లేష్, చిలకమర్తి గణేష్, కొల్లూరి వెంకట్, వెంకటిగల్ల వెంకట్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్ గురువారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో కమిషనర్ రోనల్డ్ రోస్‌ను కలిసి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు పనులను, ఇటీవల శంకుస్థాపన చేసిన పలు అభివృద్ధి పనులు మూడు నెలలైనా ప్రారంభించలేదని, కాంట్రాక్టర్‌ను సంప్రదిస్తే పెండింగ్ బిల్లులు రావడం లేదని అందుకే పనులు చేయడంలేదని, వెంటనే పెండింగ్ పనులను ప్రారంభించేలా చూడాలని ఆమె కోరారు.

క్యాంపులో కార్పొరేటర్లు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ ప్రయోగించబోయే అవిశ్వాసతీర్మానం ఆపాలని మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఓ మంత్రిని కోరినట్లు తెలిసింది. అయితే ఈ సమాచారం సీఎంకు చేరడంతో ఆయన కార్యాలయం నుంచి మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేసిన అమర్‌సింగ్ కు సమాచారం చేరవేసి అవిశ్వాస తీర్మానానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని పురమాయించినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది. పీర్జాదిగూడ మేయర్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టేందుకు సొంత పార్టీ కార్పొరేటర్లే సంసిద్ధమైనట్లు సంకేతాలు వెలువడుతున్నాయి.కొద్ది రోజులుగా కొనసాగుతున్న నాటకీయ పరిణామాలు తుది అంకానికి వచ్చినట్లు విశ్వసనీయసమాచారం.

ఇదిలా ఉండగా మేజారిటీ కార్పొరేటర్ల సంతకాలను సేకరించిన ఓ నాయకుడు వారినిగురువారం మధ్యాహ్నం రహస్య ప్రదేశానికి తరలించినట్లు సమాచారం. ఈ క్యాంపులో 21మంది కార్పొరేటర్లు ఉన్నట్లు తెలిసింది.

బ్యూటిఫుల్ హోమ్స్ స్టోర్ ప్రారంభం



కాప్రా: ఏఎస్‌రావునగర్‌లో ఏషియన్ పెయింట్స్ ప్రీమియం బ్యూటీఫుల్ హోమ్స్ స్టోర్‌ను గురువారం ఏషియన్ పెయింట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ అమిత్ సింఘాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మల్టీ క్లాస్‌స్టోర్ వినియోగదారు లకు మెరుగైన ఇల్లు, అలంకరణ వంటి హోమ్ కేటాగిరిలో వైవిధ్యమైన వస్తు వులు లభ్యమవుతాయన్నారు.

పెట్టుబడుల పేరుతో సైబర్ మోసాలు

ఇద్దరు నిందితుల అరెస్ట్

హిమాయత్‌నగర్: తక్కువ పెట్టుబడితో పెట్టి ఎక్కువ మొత్తంలో సంపాదించండి అంటూ ప్రకటనలిస్తూ మోసం చేస్తున్న నిందితులను అరెస్టు చేసినట్లు గురువారం నగర జాయింట్ సీపీ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. బేగంపేటకు చెందిన గుడ్డింగరి వెంకటేష్(23), మల్కాజిగిరి ఓల్డ్ సఫిల్‌గూడకి చెందిన మొలుగూరి విజయ్ (36) సైబర్ మోసగాళ్లకు బ్యాంకు ఖాతాలు అందించి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. అమాయక ప్రజలను సందేశాలు పంపిస్తూ గూగుల్ మ్యాప్స్‌లో రేటింగ్, కామెంట్‌లు చేస్తూ ఇంటి వద్దనే ఉంటూ లక్షల రూపాయలు సంపాదించవచ్చని నమ్మిస్తారు. సైబర్ మోసగాళ్లు తక్కువ మొత్తాన్ని కమీషన్‌గా ఇచ్చి మొదట నమ్మించేవారు. ఈ తర్వాత భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టించి అనంతరం పట్టించుకోరు. ఈ తరహా ఓ వ్యక్తి నుంచి 7లక్షల 15 వేల రూపాయలు సైబర్ నేరగాళ్లు చెప్పిన బ్యాంకు అకౌంట్లకు బదిలీ చేయించుకుని మోసం చేశారు. నిందితులు వెంకటేష్ ,విజయ్‌లు సైబర్ చీటర్స్ ఇచ్చే కమీషన్లకు సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలను అందించారు. అదేవిధంగా నిందితులు సుమారు రూ.3 కోట్లకు పైగా మోసాలకు పాల్పడ్డారని, వీరిపై దేశవ్యాప్తంగా 104 కేసులు నమోదయ్యాయి. వీటిలో 13 కేసులు తెలంగాణలో నమోదయ్యాయని పోలీసులు తెలిపారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొని లారీ బోల్తా



నెహ్రూనగర్‌లో బోల్తాపడిన లారీ

మల్లాపూర్: అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా లారీ ఓ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో బోల్తాపడింది. స్థానికులు తెలిపిన మేరకు.. మల్లాపూర్ నెహ్రూనగర్ కేబుల్ చౌరస్తా నల్లపోచమ్మ దేవాలయం మూల మలుపు వద్ద గురువారం ఉదయం 6 గంటలకు చర్లపల్లి నుంచి మల్లాపూర్ వైపు వెళ్లుతున్న (టీఎస్12యూఈ3198) ఆర్ఎంసీ లారీ అతి వేగంగా వచ్చి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో లారీ బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఎవరికీ ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికిచేరుకున్న విద్యుత్ అధికారులు నూతనంగా కరెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు.

బీజేపీ సంతకాల సేకరణ



గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్‌లో వెంటనే ఆర్‌యూబీ పనులు చేపట్టాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం గౌతంనగర్‌లో ప్రజల వద్దకు వెళ్లి సంతకాల సేకరణ నిర్వహించారు. వెంటనే ఆర్‌యూబీ పనులు ప్రారంభించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆర్కే.శ్రీనివాస్, డీఎస్.వెంకటేష్, ధనరాజ్, రామకృష్ణ, నాగరాజు, గణ, బాలసుబ్రమణ్యం, విటోభా, లక్ష్మణ్‌గౌడ్, లింగరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కృషితోనే ఆర్‌యూబీ పనులు



ఆర్‌యూబీకి సంబంధించిన పత్రాలను విడుదల చేస్తున్న కార్పొరేటర్ సునీత

గౌతంనగర్: బీఆర్ఎస్ కృషి తోనే గౌతంనగర్ డివిజన్‌లో ఆర్‌యూబీ పనులు ముందుకు సాగుతున్నాయని కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ అన్నారు. గురువారం గౌతంనగర్ డివిజన్ సాయినగర్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో ఆర్‌యూబీకి సంబంధించిన 2024–25 సంవత్సర బడ్జెట్‌లో ప్రవేశపెట్టే పత్రాలను కార్పొరేటర్ సునీతరాముయాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గౌతంనగర్ డివిజన్ ఆర్‌యూబీకి సంబంధించి గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు సంవత్సరాలుగా ఎనలేని కృషి చేశామన్నారు. 2024–25 సంవత్సరంలో ప్రవేశపెట్టే బడ్జెట్ సమావేశాలలో ఆర్‌యూబీకి సంబంధించిన ఫైల్ ఉండటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్, నర్సింగ్‌రావు, సిద్ధిరాములు, బాచి, మల్లేషయాదవ్, కావలి శ్రీను, నందు, నగేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డి కాలనీలో కార్పొరేటర్ పర్యటన



నాగిరెడ్డి కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ శాంతి, జలమండలి అధికారులు

అల్వాల్: అల్వాల్ డివిజన్ నాగిరెడ్డి కాలనీలో గురువారం కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని, కాలనీలో ఏర్పాటుచేయాల్సిన సీవరేజ్ లైన్ గురించి ఆమె అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రమేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సతీష్, రామారావు, మల్లేష్, వీఎస్.రాజు, ప్రేమ్, లోకేష్, మల్లిఖార్జున్, అరుణ్, నందీప్, హన్మంత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.